ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

-కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

జగిత్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పేర్కొన్నారు బుధవారం కొడిమ్యాల మండలంలోని పూడూరు నాచుపల్లి దబ్బు తిమ్మయ్యపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ నిర్వాహకులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులకు 48 గంటల లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ నిర్వాహకులకు తెలిపారు టార్పాలిన్ తూకం యంత్రాలు ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలని హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలన్నారు వరి ధాన్యం గ్రేడ్ ' ఏ ' రకానికి 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలు సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందని రైతులకు తెలిపారు పొలం నుండి ధాన్యం నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా ధాన్యాన్ని తేమ 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టాలని రైతులకు సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు ఆర్డీవో మధుసూదన్ డిఎస్వో జితేందర్ రెడ్డి డిసివో మనోజ్ కుమార్ డిఏం జితేంద్ర ప్రసాద్ ఎమ్మార్వో లు ఎంపిడివో లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

ధాన్యం కొనుగోళ్లపై రైతులు మిల్లర్ల తో సమీక్ష

-సమీక్ష సమావేశం నిర్వహించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) బుధవారం జిల్లాలోని మల్యాల కొడిమ్యాల మండల పరిధిలోని రైతులు రైస్ మిల్లర్ లతో జేఎన్టీయు లో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం తో కలిసి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతులు చేసుకోవాలని ఆదేశించారు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 శాతం లోపు వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని రైతులకు సూచించారు రైతులు వరి కోతల తర్వాత ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు రైతులు తేమ శాతం వచ్చే వరకు ధాన్యం ఆరబెట్టాలని తెలిపారు రైతులు ఆరిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వస్తే వెంటనే కాంటా వేసి సంబంధిత మిల్లులకు నిర్వాహకులు ధాన్యాన్ని తరలిస్తారన్నారు రైతుల వివరాలు వెంటనే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అందించాలని తెలిపారు కొనుగోలు కు సంబంధించిన సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని తెలిపారు మిల్లర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం దిగుమతులు చేసుకోవాలని ఏవైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్ డి ఎస్ వో జితేందర్ రెడ్డి డిసివో మనోజ్ కుమార్ డిఏం జితేంద్ర ప్రసాద్ ఎమ్మార్వో లు ఎంపిడివోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మెట్పల్లి కోరుట్ల మున్సిపల్ అధికారులతో కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల రెండు పట్టణాలకు ప్రభుత్వం ద్వారా మంజూరైన 37.40 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు ఎక్కడెక్కడ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు అలాగే పట్టణాల్లో పనులు వేగంగా పూర్తి చేయాలని నాణ్యతపై ఎలాంటి రాజీపడవద్దని సూచించారు అమృత్ ప్రాజెక్ట్ కింద జరుగుతున్న తాగునీటి పైపులైన్ పనులను డ్రైనేజీ వ్యవస్థ పనులు ఎక్కడి వరకు వచ్చాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులు సమయానికి పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు పట్టణాల అభివృద్ధి శుభ్రత మౌలిక సదుపాయాల మెరుగుదల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు ఈ సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరుట్ల మెట్పల్లి మున్సిపల్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ ఏర్పాటు

-నూతన అధ్యక్షులుగా తిరు కోవెల శరత్ బాబు
-ప్రధాన కార్యదర్శిగా కురుమేల్లి కరుణాకర్

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) సమావేశంలో కథలాపూర్ మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కథలాపూర్ మండల శాఖ నూతన అధ్యక్షులుగా తిరుకోవెల శరత్ బాబు ప్రధాన కార్యదర్శిగా కురుమేల్లి కరుణాకర్ అసోసియేట్ అధ్యక్షులుగా ఆడెపు రాము ఉపాధ్యక్షులుగా చేదల హన్మాన్లు ధార సుమన్ గుండవెని వంశీకృష్ణ నేరెళ్ల స్రవంతి అదనపు ప్రధాన కార్యదర్శిగా వంగ పరశురాములు కార్యదర్శిలుగా 110 ప్రసాద్ రాజుల నాగరాణి అమృత్తి సతీష్ కుమార్ మోతే సారిక జిల్లా కౌన్సిలర్లు యాగండ్ల గంగాధర్ బేతి సాయి కృష్ణ సుంకవర రాజశేఖర్ మేదిని దేవయ్య గుండా శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి ఎన్నికల అధికారిగా తుడూరి సతీష్ గౌడ్ ఎన్నికల పరిశీలకులుగా గంగుల రణధీర్లు వ్యవహరించారు

కమ్యూనికేషన్ నైపుణ్యంకు సంబంధించిన శిక్షణ తరగతులు

-టాం కాం నమోదు చేసుకున్న 600 మంది అభ్యర్థులకు శిక్షణ

జగిత్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) ఇజ్రాయిల్ లో గల నిర్మాణ రంగంలో జిప్సం వర్క్ సిరామిక్ లైటింగ్ ప్లాస్టరింగ్ బ్లాక్ బిల్డర్స్ ఉద్యోగాల కోసం జగిత్యాల నుండి టాం కాం లో నమోదు చేసుకున్న 600 మంది అభ్యర్థులకు ప్రాథమిక ఆంగ్లం కమ్యూనికేషన్ నైపుణ్యతకు సంబంధించిన శిక్షణ తరగతులను తేదీ 12 11 2025 బుధవారం టాంకాం నిర్మాణ్ ఆర్గనైజింగ్ వారు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ రాజా గౌడ్ హాజరయ్యారు శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అభ్యర్థులకు ప్రభుత్వం ద్వారా అందుతున్న శిక్షణ తరగతులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని విదేశీ ఉద్యోగాల కోసం మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన ఆధికారి బి సత్తమ్మ మాట్లాడుతూ టాం కాం సురక్షిత సులభతర విదేశీ ఉద్యోగాలను అందించడంలో ముందు వరుసలో ఉందని ఇది పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న సంస్థ కాబట్టి అభ్యర్థులు మధ్య దళారులను నమ్మవద్దని టాం కాం లో నమోదు ఆయన అభ్యర్థులకు ఏ దేశంలో ఖాళీలు ఉన్న వారి అర్హతలను బట్టి టాం కాం వారే నేరుగా కాల్స్ చేసి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు

మీ సేవ ద్వారా లేబర్ కార్డు పొందండి

జగిత్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జిల్లాలో భవన నిర్మాణ కార్మికులకు వాస్తవమైన నిర్మాణ కార్మికులకు మాత్రమే మీసేవ ద్వారా 110 రూపాయలు చెల్లించి ఐదు సంవత్సరాల కాలపరిమితికి లేబర్ కార్డును పొందగలరు వాస్తవమైన నిర్మాణ కార్మికులకు మాత్రమే భవన నిర్మాణ సంక్షేమ మండలి అందించి పథకాల కింద 38 రూపాయలు చెల్లించే మీ సేవలో దరఖాస్తు చేసుకొని సహాయ కార్మిక అధికారులు జగిత్యాల మెట్పల్లి కార్యాలయంలో నేరుగా దరఖాస్తులు సమర్పించగలరు ఈ విషయంలో మధ్యవర్తులను దళారులను సంప్రదించవద్దని విన్నపం చేసుకుంటూ మీసేవ కార్యాలయంలో అధిక ఫీజులు వసూలు మొదలగు ఫిర్యాదులు ఉన్నట్లయితే జిల్లా సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయం కలెక్టరేట్ జగిత్యాల నందు 949255250 మీ కార్యాలయ పనివేళలో సంప్రదించగలరని కోరుతున్నామని సహాయ కార్మిక కమిషనర్ తెలిపారు

బాధ్యత కుటుంబ సభ్యులను

పరామర్శించిన చెన్నమనేని వికాస్ రావు

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం పోసానిపేట్ గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్త జవిడి రఘుపతి రెడ్డి మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పారామర్శించి వారిని ఓదార్చారు ఇట్టి పరమర్శలో భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావు తో పాటు కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి నాయకులు గాందారి శ్రీనివాస్ కథలాపూర్ మహేష్ గడ్డం రాజేందర్ బత్తుల రవి దండిక లింగం ఆరే శివ సురేష్ లింగమూర్తి సాయిరెడ్డి సాయి గణేష్ పాల్గొన్నారు

తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కన్న కొడుకు వృద్ధుడైన తండ్రిని ఇంట్లోంచి గెంటి వేయగా ఆ తండ్రి మంగళవారం సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించారు జిల్లా కేంద్రానికి చెందిన పూరంశెట్టి ఆంజనేయులు (70) అనే వృద్ధ తండ్రిని వెంటనే ఆ కొడుకు ఇంటికి హరి అశోక్ కుమార్ తీసుకొని పోగా ఆ కొడుకు ఇంటికి తాళం వేసి తన అత్త గారింటికి కరీంనగర్ వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పారు మరుసటి రోజు బుధవారం ఆ కొడుకు వచ్చిన విషయం తెలిసిన హరి అశోక్ కుమార్ తమ సీనియర్ సిటిజన్స్ కమిటీ ప్రతినిధులను వెంటేసుకొని ఆ కొడుకు ఇంటికి వెళ్లగా తలుపులు తీయకపోవడంతో ఆ కొడుకు ఇంటి ముందు ఆ తండ్రి తో ధర్నా చేశారు దీంతో ఆ కొడుకు తలుపులు తీసి తన భార్య ప్రేరణ తో ఇంటి నుంచి తండ్రి ని వెళ్ళ గొట్టినట్లు చెప్పి క్షమించమన్నారు ఆ కోడలుకు కొడుకుకు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ చేయడంతో వారు చుట్టు ప్రక్కల వారి ముందు అసోసియేషన్ కు ఒప్పంద పత్రం రాసిచ్చి తండ్రిని ఇంట్లోకి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం పిసీ హన్మంత్ రెడ్డి బొల్లం విజయ్ పూసల అశోక్ రావు ఎండి యాకోబ్ వెల్ముల ప్రకాష్ రావు బొబ్బటి కరుణ రాధ తదితరులు పాల్గొన్నారు

అయ్యప్ప శబరిమల యాత్రకు కోరుట్ల డిపో నుండి రెండవ బస్సు బుకింగ్

-ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప

గంగారం డిప్యూటీ సుపరెండెంట్ ఫైనాన్స్ బాబు బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండితు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం కోరుట్ల పట్టణ గట్ల ఆనంద్ అయ్యప్ప గురు స్వామి బృందంతో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో సేవలు చాలా అద్భుతం అని అలాగే మంచి మెరుగైన డ్రైవర్లను ఇస్తామని మంచి నాణ్యమైన బస్సులను అందిస్తామని శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖవంతంగా ఉంటుందని ఇదివరకు శబరిమల యాత్రకు తీసుకువెళ్లిన అయ్యప్ప స్వాములు క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చారని అలాగే పుణ్యక్షేత్రాల సందర్శనకు శబరిమల యాత్రకు బస్సులు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గురు స్వామి గట్ల ఆనంద్ బచ్చు శ్రీనివాస్ అల్లే గణేష్ బొమ్మ రాజేశం మణిదీప్ ఆఫీస్ సుపరెండెంట్

కలివి వనం... పోస్టర్ ఆవిష్కరణ...

పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు కూడా సమాజం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ మన తెలంగాణ భాష యాస తో పాటు మన తెలంగాణ కళాకారులతో నిర్మించిన సినిమాని నేడు మనం అడవులను రక్షించడం ద్వారా రాబోయే తరాలకు ఆయువు అందించిన వారం అవుతామని అడవుల గొప్పదనం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యతలను విద్యార్థులకు ఉపన్యాసం ద్వారా సందేశం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కలివి వనం సినిమా దర్శకులు రాజ్ నరేంద్ర నిర్మాతలు మల్లికార్జునెడ్డి కోలాన్ విష్ణువర్ధన్ రెడ్డి సాంకేతిక నిపుణులు పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ ప్రిన్సిపాల్ సెలిన్ భారీ చైర్మన్ ఎంఏ హది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు కదలి వనం సినిమా పోస్టర్ను పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ చేతుల మీదుగా సినిమా డైరెక్టర్ రాజ్ నరేంద్ర ఆవిష్కరించారు ఈ సందర్భంగా సినిమా దర్శకులు మాట్లాడుతూ కలివి వనం సినిమా అడవుల సంరక్షణ గురించి విద్యార్థులు తమ బాధ్యతలను గుర్తించే విధంగా అడవుల ప్రాముఖ్యతను వాటి సంరక్షించాల్సిన బాధ్యతను అందరూ తెలుసుకోవాలని పాఠశాల విద్యార్థులతో తీసిన సినిమాని ఈ సినిమా అందరూ పిల్లలు పెద్దలు చూడాల్సిన సినిమాని విద్యార్థులకు తెలిపారు అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థి లోకం నైతిక విలుపాలు

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

-ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత
-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డు లోపల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు 1 కోటి 43 లక్షల 16 వేల 588 రూపాయల విలువ గల 143 కళ్యాణ లక్ష్మి అండ్ షాదీ ముబారక్ చెక్కులతో పాటు కోరుట్ల మండలానికి చెందిన 2 లక్షల 98 వేల రూపాయల విలువ గల 13 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు పేద యువతి వివాహానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ వంటి పథకాలు కేసిఆర్ ప్రాంభించారని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు ప్రజలకు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని 420 హామీలు నెరవేరుస్తామన్న వాగ్దానం కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని అబద్దాలు వంచన లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు రైతులు మహిళలు విద్యార్థులు వృద్ధులు అందరూ ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలౌతున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రూపకల్పన చేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతు బంధు రైతు బీమా వంటి పథకాలు వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించాయని అన్నారు ప్రజల అభివృద్ధి సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని కేసీఆర్ ఆలోచనలతో ముందుకు సాగుతూ ప్రజలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ నాయకులు ఫహీం పేర్ల సత్యం భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

దేశ రక్షణ కోసం సైన్యంలో చేరిన ఉత్తమ్ కుమార్ రెడ్డి

-ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శించడం అరవింద్ దిగజారుడుతనానికి నిదర్శనం...
-కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) సంపన్న కుటుంబంలో జన్మించిన దేశ రక్షణ కోసం భారత వాయుసేనలో సైనికుడిగా చేరి దేశానికి సేవలందించిన రాష్ట్ర పౌర సరఫరాలు భారీ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అవినీతి పరుడని విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు బుధవారం కోరుట్లలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ధర్మపురి అరవింద్ నిజామాబాద్ పార్లమెంటు పరిధి లోని ప్రజలకు ఏం ఒరగబెట్టావని నీలదీశారు రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు కేంద్రం నుండి రావలసిన నిధుల కోసం ప్రధాన మంత్రిని ఇతర కేంద్ర మంత్రులను కలిసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పనులు సాధిస్తున్నారని కానీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అధికార పార్టీ ఎంపీ అయి ఉండి కేంద్రం నుంచి నిధులు సాధించడంలో పూర్తిగా విఫలమయ్యాడని రాష్ట్రముఖ్యమంత్రి కానీ మంత్రులను కానీ కలిసి నియోజకవర్గ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తేవడంలో పూర్తిగా విఫలమై రెచ్చగొట్టే పత్రిక ప్రకటనలతో కాలం గడుపుతున్నాడని గతంలో డబ్బు సూట్ కేసులు మోసిన చరిత్ర అరవింద్ ది ఇలాంటి వ్యక్తి నిజాయితీ పరుడైన మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని విమర్శిస్తే సహించబోమన్నారు

సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ మరో వంద సంవత్సరాలు గుర్తుండేలా నిర్వహించాలి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పిలుపు.

నాగర్ కర్నూల్ నవంబర్12(వుదయం ప్రతినిధి)భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు భారీ బహిరంగ సభ చరిత్రలో మరో వంద సంవత్సరాలు నిల్చుండే పోయేలా నిర్వహించాలని అందుకు ఈ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్టీ నాయకులతో వద్ద సర్వం ధారబోసి శ్రమించి పనిచేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు పిలుపు ఇచ్చారు.నేడిక్కడ నాగర్ కర్నూల్ జిల్లా సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సిపిఐ మోడీ మహబూబ్నగర్ జిల్లా సమితి సభ్యుల సమావేశం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ రాజకీయ చరిత్రలో 100 సంవత్సరాలు ప్రజల కోసం పనిచేసిన మరి ఎ పార్టీ లేదని అది కేవలం సిపిఐకే దాకే ఘనతని ఆయన గుర్తు చేశారు ఉద్యమం నుంచి మొదలుకొని తెలంగాణ ప్రాంతాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేసిన తెలంగాణ సాయుధ పోరాటం మొదలుకొని ఇప్పుడున్న భారతదేశాన్ని నిర్మించుకోవడానికి 100 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు నిర్వహించింది సిపిఐ అని ఆయన తెలియజేశారు 100 సంవత్సరాల పోరాట చరిత్రలో వేలాదిమంది ప్రాణార్పణాలు అక్షరాభిముంది జైలు జీవితం వేలాదిమంది అజ్ఞాన జీవితం సాంబశివరావు అన్నారు దేశంలోని ప్రజలందరూ అసమానతలు లేని ప్రజలంతా ఒకటేనని సుఖశాంతులతో జీవించే సోషలిజం సమ సమాజమే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ లక్ష్యన్నారు కానీ నేడు దేశంలో రాష్ట్రంలో ఆర్థిక కుల మతరాలు ప్రజల మధ్య విభజన రేఖలు గీస్తున్నాయని అవి రూపుమారేంతవరకు బిపిఐ ఉద్యమాలు నిర్మిస్తూనే ఉంటుంది నీళ్ల పండుగ కార్యక్రమాలను తమ సొంత కుటుంబ కార్యక్రమాలు లాగా పార్టీ నాయకులందరూ శ్రమించాలని ప్రజల కొరకు పుట్టి ప్రజల కోసం పోరాడుతున్న సిపిఐ ఏనాడు ఓట్లు సీట్లు ముఖ్యం అని భావించలేదని వంద సంవత్సరాలను ఒక్కరోజు అధికారంలో లేకున్నా నిత్యం ప్రజల కోసమే పని చేస్తుంది 119 మంది శాసనసభ్యులు లో ఒకే ఒక ఎర్రజెండా ఎమ్మెల్యేగా పాల్గొన్నర కోట్ల మంది ప్రజల బాధలను వినిపించ గలుగుతున్నాము కాబట్టి నేటి నుండి డిసెంబర్ 26 వరకు మా పార్టీ సభ్యుల ప్రతి అడుగు ఖమ్మం సభను విజయవంతం చేయడానికి వెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు లక్షలాది మందితో అఖిల భారత స్థాయిలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం పనిచేయాలనిపించారు ఈ భూమి మీద మనుషులు ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని సిపిఐ ఉంటుందని ఆయన తెలియజేశారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా నుండి ఈ కార్యక్రమం రాష్ట్రస్థాయిలో నిర్మించిన పెద్ద సంఖ్యలో పాల్గొని అనవాయతీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉందని ఈ కార్యక్రమానికి కూడా వేలాదిమంది ఖమ్మం నగరానికి తరలించేందుకు ప్రయత్నం చేయాలని కోరారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ చరిత్రను వారు వివరించారు ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్ ఆనంద్ జి గారు అధ్యక్షత వహించగా సిపి నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి బాలకిషన్ గద్వాల జిల్లా కార్యదర్శి బి అంజనేయులు వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయ రాములు నారాయణపేట జిల్లా కార్యదర్శి నరసింహ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవులు గౌడ్ వార్ల వెంకటయ్య ఏఐటీయుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారేపాక అనిల్ కుమార్ సిపిఎన్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ శ్రీమన్ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు వివిధ ప్రజాసంఘాల మండల కార్యదర్శిలు స్థానిక నాయకులు పి నరసింహ టి విజయుడు ఈర్ల చంద్రమౌళి మారుడి శివశంకర్ బండి లక్ష్మీపతి తుమ్మల శివుడు తప్పేట కిరణ్ కుమార్ పట్టణ కార్యదర్శి గోపి చారి కొత్త రోమ స్వామి బి వెంకటస్వామి పి కళావతమ్మ కృష్ణాజి రవీందర్ శంకర్ గౌడ్ బి శ్రీనివాసులు పిచ్చి శ్రీనివాసులు తదితరులు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన అశోక

గద్వాల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కే.టి దొడ్డి మండలానికి చెందిన అశోక్ బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించిన కే.టి దొడ్డి మండలం అశోక్

రాష్ట్రస్థాయి పోటీలకు వడ్డేమాన్ బాలిక ఎంపిక

నాగర్ కర్నూల్ నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. శిరీష ఉమ్మడి జిల్లా స్థాయిలో విద్యాశాఖ ద్వారా జరిగిన ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ 800 మీటర్ల రన్నింగ్ విభాగంలో మహబూబ్ నగర్ జరిగిన పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జి. మురళీ మోహన చార్యులు తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీపతి విద్యార్థులను రాష్ట్రస్థాయి కి చేరుకునే విధంగా ఉన్నత శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. శిరీష ఎంపిక పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు ఆమెను అభినందించారు.

గంజాయి అమ్ముతూ పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులు మరో వ్యక్తి పరార్

-210 గ్రాముల గంజాయి పట్టివేత... రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

-నిందితుల వివరాలు వెల్లడించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు

కోరుట్ల నవంబర్ 12 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రైల్వే స్టేషన్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతున్నారని వచ్చిన విశ్వసనీయ సమాచార మేరకు సిసిఎస్ సిఐఎం శ్రీనివాస్ వారి సిబ్బంది కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి ఆధ్వర్యంలో ఇద్దరూ ప్రభుత్వ పంచుల సమక్షంలో రైల్వే స్టేషన్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 210 గ్రాములు గంజాయిని రెండు సెల్ఫోన్లను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేయగా మరో వ్యక్తి పరారులో ఉన్నారు ఈ సందర్భంగా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు మాట్లాడుతూ గంజాయి ఎవరు తాగినా అమ్మిన రవాణా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని భవిష్యత్తులో పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు ఇట్టి గంజాయి అమ్ముతూ పట్టుబడిన షేక్ అమన్ (21) కోరుట్ల పట్టణ అర్ఫత్ పుర కు చెందిన వ్యక్తి కాగా మరో వ్యక్తి ఎండి ముఖిమ్ (21) కూడా కోరుట్ల పట్టణ అర్ఫత్ పుర చెందిన వ్యక్తి అని మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు తెలిపారు ఈ సమావేశంలో సర్కిల్ కలెక్టర్ బి సురేష్ బాబు సబ్ ఇన్స్పెక్టర్ ఎం చిరంజీవి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

మియాపూర్ గురునాథ్ చెరువుకు కొత్త శోభ

హైదరాబాద్, ,నవంబర్ 12 (వుదయం ప్రతినిధి): దేశంలో అతిపెద్ద రిటైల్ రియల్ ఎస్టేట్ ప్లాట్‌ఫారమ్ నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ తన ప్రధాన ఈఎస్జీ కార్యక్రమం 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' కింద 10వ చెరువు అయిన మియాపూర్ గురునాథ్ చెరువుకు కొత్త శోభను కలిగించారు. ఈ చెరువు పునరుద్ధరణను విజయవంతంగా పూర్తి చేశారు. స్థానికులకు అప్పగించారు. ఈ సందర్భంగా నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ సీఈఓ దలీప్ సేథల్ మాట్లాడుతూ 2022లో ప్రారంభమైన ఈ కార్యక్రమం కింద పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న నీటి వనరులను సామూహిక భాగస్వామ్యంతో పునరుద్ధరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2026 ఆర్థిక సంవత్సరంలోపు 15 చెరువులను దత్తత తీసుకుని పునరుద్ధరించాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 10 చెరువులు పునరుద్ధరించామన్నారు. వీటి వల్ల 100 కు పైగా గ్రామాలలో లక్ష మందికి పైగా ప్రజలు లాభం పొందారన్నారు. హైదరాబాద్ ఈ కార్యక్రమంలో ప్రధాన మైలురాయిగా నిలిచిందన్నారు. మియాపూర్‌లోని 21 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గురునాథ్ చెరువు పూర్తిగా పునరుద్ధరించబడిందన్నారు. వినోదం,సామాజిక కార్యక్రమాల కోసం అధికారికంగా అప్పగించామన్నారు.నీటి కొరత అనేది కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సమస్య కూడా అన్నారు. ఒక చెరువు పునరుజ్జీవం పొందినప్పుడు, అక్కడ జీవం పునరుద్ధరించబడుతుందని తెలిపారు. 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' ద్వారా కేవలం నీటినే కాదు, ప్రజలకు, ప్రకృతికి, భవిష్యత్ తరాలకు సంతోషం, ఆరోగ్యం, శ్రేయస్సు తిరిగి తీసుకువస్తున్నామని తెలిపారు. 'లేక్స్ ఆఫ్ హ్యాపినెస్' ప్రత్యేకత ఏమిటంటే, ఇది నెక్సస్ వ్యాపార పరిధిని దాటి ఉన్నాయన్నారు. పునరుద్ధరించిన అనేక చెరువులు నెక్సస్ మాల్స్ ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉన్నాయన్నారు. అవి స్థానికులకు జీవనాధారమైన నీటి వనరులుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. చాలీస్గావ్‌లోని వర్షాభావ ప్రాంతాల రైతు భూముల నుంచి చెన్నై ఆలయాలకు సంబంధించిన పర్యావరణ వ్యవస్థల వరకు, బెంగళూరులోని వన్యప్రాణి మార్గాల వరకు విస్తరించి ఉన్నాయని తెలిపారు. ప్రఖ్యాత నీటి సంరక్షణ కార్యకర్తలు ఆనంద్ మల్లిగవాడ్ (లేక్ మాన్ ఆఫ్ ఇండియా), గునవంత్ సోనవనే వంటి నిపుణులతో కలిసి, నెక్సస్ సంప్రదాయ పద్ధతుల ఆధారంగా ప్రకృతి-స్నేహపూర్వక పునరుద్ధరణ సాంకేతికాలు ఉపయోగిస్తోందన్నారు.

అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.

- **నాణ్యతతో రాజేపడేది లేదు.**
- **తేడా వచ్చిన ఉపేక్షించేది లేదు.**
- **రాష్ట్ర మంత్రి లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, సురేఖ, లక్ష్మణ్**

హనుమకొండ, నవంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి) : శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. బుధవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేదారం కు హెలికాప్టర్ లో 11 గంటల 30 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు గార్లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్ పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ లు మేదారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను మంత్రులు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రులు మేదారం హరిత కాకతీయ హోటల్ లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ లతో కలసి సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులు, గుత్తేదార్లతో మేదారం జాతర అభివృద్ధి పనుల పురోగతి, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై కూలంకషంగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మేదారం లో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై, ప్రాకారం లోపల,సివిల్ పనులు, గద్దెల ఎత్తు పెంచడం, నిర్మాణం , ప్రధాన ద్వారాలు, ఆర్చ్, 4 వాచ్ టవర్లు, ప్రాకారనికి చుట్టూ సిసి రోడ్డు పనులను సమాంతరంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. దీనికితోడుగా గ్రీనరీ, ప్లాంటేషన్ చేయాలన్నారు. కావలసిన గ్రానైట్ వేగవంతంగా తెప్పించుకోవాలని అన్నారు.మెన్ మెటీరియల్ పెంచి 24 గంటలు పనులు జరగాలన్నారు మేదారం లో రోడ్డు నిర్మాణ పనులు

మేదారంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, సురేఖ, లక్ష్మణ్

డివైడర్లు, ప్లాంటేషన్ తో సహా నెల రోజుల్లో పూర్తి కావాలి. మాస్టర్ ప్లాన్ లో భాగంగా మొదటి విడతలో క్యూ లైన్ షేడ్స్, 4 రోడ్డు లైన్ల విస్తరణ, టెంపర్ అభివృద్ధి, గద్దెల వద్ద భక్తుల కెపాసిటీ 3 వేల నుండి 10 వేలకు పెంచనున్నట్లు తెలిపారు. 19 ఎకరాలు భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి కోరిన విధంగా జంపన్నవాగు పై చెక్ డ్యామ్ ల ఏర్పాటుకు ఇరిగేషన్ అధికారులు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. శాశ్వత బస్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదించాలని, పర్యాటక శాఖ ద్వారా జంపన్నవాగు అభివృద్ధి, సుందరికరణ ప్రతిపాదనలు సిద్ధం చెయాలన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా 4 అధునాతన పశు వదశాలల ఏర్పాటు చేయాలని తెలిపారు. మేదారం చుట్టుప్రక్కల రహదారులకు మరమ్మతులు చేయాలి. మేదారం కు వచ్చే ప్రధాన రహదారిలో ఎలాంటి అడ్డంకులు ఉండకుండా ప్రధాన రహదారిలో అక్కడక్కడ మిగిలి ఉన్న పనులతో పాటు మల్లంపల్లి బ్రిడ్జి, కటాక్షపూర్ బ్రిడ్జి పై ప్రత్యేక శ్రద్ధ చూపి డిసెంబర్ 15 లోగా పూర్తి కావాలని నేషనల్ హై వే అధికారులను ఆదేశించారు.అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించేందుకు ఈ నెల 22 న వస్తామని, నిర్దేశిత ఆయా పనులు పూర్తి కావాలని అన్నారు. నాణ్యతతో రాజేపడేది లేదని, తేడా వస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.హరీష్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, డి ఎఫ్ ఓ రాహుల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా మేదారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని అన్నారు. ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే రెండు వందల సంవత్సరాల కాలం పాటు శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, భవిష్యత్ లో 10 కోట్ల మంది భక్తులకు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేదారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, మేదారం మాస్టర్ ప్లాన్ పై త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని వివరించారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన సమయంలో సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఏ. లక్ష్మణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మ వాళ్ళను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గిరిజనుల అస్తిత్వం,ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు చేపడుతున్నట్లు , మరో వారం రోజుల్లో గా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి అనుకున్న సమయంలోగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనంతరం సాయంత్రం 3 గంటల 40 నిమిషాలకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, చీఫ్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కేఎస్ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎన్.హరీష్ హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరారు.